క్లుప్తంగా

నేడు జాబ్ మేళా

జలుమూరు: మండల కేంద్రం జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జరగనున్న జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వాన గోపి కోరారు. ఏపీ ఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాలో 11 కంపెనీలు పాల్గొంటాయన్నారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమో, డిగ్రీ, ఇంజినీరింగ్ చదివిన వారు జాబ్‌మేళాలో పాల్గొనేందుకు అర్హులన్నారు.

వెంకటరమణకు డాక్టరేట్ ప్రదానం



ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి నుంచి డాక్టరేట్ అందుకుంటున్న వెంకటరమణ

ఎల్.ఎన్.పేట: రావిచెంద్రి గ్రామానికి చెందిన సవడాన వెంకటరమణ ఆంధ్రా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు. మెకానికల్ ఇంజినీరింగ్‌లో సంప్రదాయేతర ఇంధన వనరులు, పామ్ బయోడీజిల్ ఇంజన్ పనితనంపై ప్రభావం అనే అంశంపై పీహెచ్‌డీ చేసినట్లు వెంకటరమణ శుక్రవారం తెలిపారు. ఈయనకు ఏయూ వీసీ పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి పీహెచ్‌డీని ప్రదానం చేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

సరుబుజ్జిలి: ఆర్థిక అక్షరాస్యత పట్ల ప్రజలకు అవగాహన ఉండాలని సీఎఫ్ఎల్ మోటివేటర్ సీహెచ్ వెంకటేష్ (చిన్ను) అపారు. ఆర్బీఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్ఎస్‌టీ ఆధ్వర్యంలో పెద్దవెంకటాపురం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఆర్థిక లావాదేవీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలనాయుడు, సీఎఫ్ఎల్ సిబ్బంది రామారావు పాల్గొన్నారు.

ఆర్‌బీకేల ద్వారా ఎరువుల పంపిణీ

నరసన్నపేట: రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు పంపిణీ చేస్తున్నామని.. రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయాధికారి కె.సునీత తెలిపారు. రావులవలసలో రైతులకు డీఏపీ, యూరియాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఇప్పటికే మాకివలస, ఉర్లాం, సత్యవరం, దూకులపాడు, నరసన్నపేట, జమ్ము, తామరపల్లిలో ఎరువులు పంపిణీ చేశామన్నారు. ఎరువులు కావాల్సిన రైతులు ఆర్‌బీకేల్లో ఉన్న వీఏఏలవద్ద పేర్లు రిజిష్టర్ చేయించుకోవాలని సూచించారు.

అర్జీలను పరిష్కరించాలి

జలుమూరు: జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని వచ్చిన అర్జీలను పరిష్కరించాలని ఎంపీడీవో ఐవీ అప్పారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. పంచాయతీ విస్తరణాధికారి ఉమామహేశ్వరరావు, ఏవో సురేష్‌కుమార్, ఎంఈవో మాధవరావు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఉన్నతాధికారులు



వంటగదిని పరిశీలిస్తున్న అధికారులు

మెళియాపుట్టి: కేరాసింగి పంచాయతీ పరిధిలోని నేలబొంతు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను శ్రీకాకుళం జేసీ నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సందర్శించారు. మెనూ సక్రమంగా అందుతుందా లేదా అని ఆరాతీశారు. మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో స్మార్ట్ టెలివిజన్‌ను ప్రారంభించారు. దీనిద్వారా డిజిటల్ క్లాసులు నిర్వహించి విద్యార్థులకు మరింత మెరుగైన విజ్ఞానాన్ని అందించడానికి ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లు ఎలా పనిచేస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ సరోజిని, ఎంపీడీవో చంద్రకుమారి, హెచ్ఎం విజయభారతి ఉన్నారు.

రూ.4.85 లక్షలతో రోడ్డు మరమ్మతులు

ఎల్.ఎన్.పేట: అలికాం–బత్తిలి రోడ్డు..మోదుగువలస నుంచి గొట్టిపల్లి వరకు ఉన్న గ్రామీణ రహదారికు మరమ్మతులు చేపడుతున్నట్లు మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు తెలిపారు. మరమ్మతు పనులను శుక్రవారం ప్రారంభించారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవతో ఎల్.ఎన్.పేట మండల పరిషత్ నిధులు రూ.4.85 లక్షలు విడుదల అయ్యాయన్నారు.

పాఠశాలలో వైఎస్సార్ జయంతి వేడుకలు

సరుబుజ్జిలి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకను కొత్తకోట జెడ్పీహైస్కూల్‌లో ముందస్తుగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్యమండలి ఆదేశాల మేరకు రొట్టవలస సాయి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (సార్డ్స్) ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో బాదం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. హెచ్ఎం టీవీ శ్రీనివాసరావు, సార్డ్స్ డైరెక్టర్ తాడేల రాజారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా

● ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి భరోసా లభిస్తోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పెద్దకొల్లివలస గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలువురికి సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మండల ప్రత్యేక ఆహ్వాని తుడు రెడ్డి రామారావు, తహసీల్దారు ఆర్.అప్పలరాజు, ఈఓ పీఆర్డీ శ్యామలాదేవి పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం

కొత్తూరు: జగనన్న సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిస్తుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కర్లెమ్మ, నివగాం గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ నాయుడు, తహసీల్దార్ చక్రవర్తి, ఎంపీడీవో పావని, జెడ్పీటీసీ సభ్యురాలు కె.భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం: స్పీకర్

పొందూరు: ప్రతిఇంటికీ సంక్షేమం, ఉచిత సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష పథకాన్ని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. కింతలిలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురికి ధ్రువపత్రాలను స్పీకర్ పంపిణీ చేసి మాట్లాడారు. సాంకేతిక లోపంతో సంక్షేమ పథకాలు అందకపోతే జగనన్న సురక్షలో గుర్తించి అందజేస్తామని చెప్పారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు పాల్గొన్నారు.



ఆమదాలవలస: కృష్ణాపురంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్



పాతపట్నం: లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

జగన్‌తోనే ఆర్థికాభివృద్ధి



మెళియాపుట్టి: మాట్లాడుతున్న ఆఫ్‌షోర్ నిర్వాసితుడు పిట్ట సవరయ్య

పాతపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే పేదలకు ఆర్థికాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. తెంబూరు గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

బాధ్యతగల ప్రభుత్వం

ఆమదాలవలస: ప్రజలపై ఇంత బాధ్యత గల ప్రభుత్వాన్ని మునుపెన్నడూ చూడలేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ రెండో వార్డు కృష్ణాపురం, 13వవార్డు లక్ష్మీనగర్ సచివాలయ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడారు.

సరుబుజ్జిలి: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. షళంత్రి సచివాలయం ఆవరణలో కార్యక్రమ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

ప్రజలకు రక్ష

ఆమదాలవలస రూరల్: జగనన్న సురక్షతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. దూసి గ్రామ సచివాలయం కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, మండల ప్రత్యేకాధికారి కాశీశ్వరరావు, ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, తహసీల్దార్ గణపతి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం

మెళియాపుట్టి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య అన్నారు. పరశురాంపురంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికారులతో కలిసి ధ్రువపత్రాలు అందజేశారు. చీపురుపల్లి గ్రామానికి చెందిన ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్వాసితుడు పిట్ట సవరయ్య మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా ధ్రువపత్రాల కోసం పాలకొండ, పాతపట్నం తిరిగే వాళ్లమన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఇళ్లవద్దకే వచ్చి కావాల్సిన సర్టిఫికెట్లు అందజేయడం ఆనందంగా ఉందన్నారు.



పొందూరు: మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన

పొందూరు: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నానని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గోరింట గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ. 60 లక్షలతో ఏర్పాటు చేయనున్న మంచినీటి కుళాయిల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అలాగే పైడిజోగిపేటలో రూ.8 లక్షలతో ఏర్పాటు చేసిన కుళాయిలను ప్రారంభించారు. అదే గ్రామంలో రూ. 41 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మంచినీటి అవసరాలను గుర్తించి ఇంటింటికీ కుళాయిలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, గ్రహసారథుల మండల కన్వీనర్ బాడాన కృష్ణ, మండల యువత అధ్యక్షుడు రాణాప్రతాప్, నాయకులు వండాన వెంకటరావు, గాడు నాగరాజు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీటి సౌకర్యం

ఆమదాలవలస రూరల్: ఇంటింటికీ మంచినీటిని సరఫరా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పొన్నాంపేట, చెవ్వాకులపేట, ఆనందపురం, పెద్ద జొన్నవలస గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయి ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. పాదయాత్రలో మహిళలు నీటి కోసం పడుతున్న కష్టాలను గుర్తించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, సర్పంచ్ చల్లా ఉష, గొంటి అనిల్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.పి.సూర్యనారాయణ, జేఈ ఎం.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి పి.రమణమ్మ, పార్టీ నాయకులు గొంటి కృష్ణ, కూటికుప్పల సన్యాసిరావు, అంబటి లక్ష్మణరావు, చల్లా సింహాచలం, మండల నారాయణరావు పాల్గొన్నారు.



గోరింటలో కుళాయిల ఏర్పాటు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

అభివృద్ధి పథంలో బూర్జ

● మండల సమావేశంలో ఎంపీపీ దీప

బూర్జ: అందరి సహకారంతో బూర్జ మండలం అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఎం.రవీంద్రబాబు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఏపీవో వి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఓని గెడ్డ కాలువలో తాత్కాలిక పనులను ఉపాధిహామీ పథకం వేతనదారులతో చేపడుతున్నట్లు చెప్పారు. పి.ఎల్.దేవ్‌పేట పంచాయతీ సర్పంచ్ మజ్జి చంటి స్పందిస్తూ యంత్రాలతో పనులు చేపడితే త్వరగా పూర్తవుతాయన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు బదులిస్తూ ప్రస్తుతం జంగిల్ తొలగించడంతోపాటు కాలువలో పూడికలు తీసినట్లయితే సాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. హౌసింగ్ ఏఈ కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. జగనన్న కాలనీ ఇళ్లను త్వరగా ప్రారంభించి సకాలంలో పూర్తిచేయాలన్నారు. బిల్లులు కూడా వెంటనే చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. గుత్తావల్లి సర్పంచ్ హెచ్.గోపి మాట్లాడుతూ.. తమ గ్రామాని కి చెందిన ఒకరికి ఆరు నెలలు గడుస్తున్నా పింఛన్ మంజూరు చేయలేదని సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోను కోరగా.. ప్రస్తుతం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో పరిష్కారం జరుగుతుందన్నారు. విద్యార్థుల కోసం నడుపుతున్న స్పెషల్ ఆర్టీసీ బస్సులు సంఖ్య పెంచాలని తోటవాడ ఎంపీటీసీ సభ్యుడు విక్రం కోరారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కర ణం కృష్ణ మూర్తినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బి.నారాయణమూర్తి, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కర్నేన దీప

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

పాతపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కొరసవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి మాట్లాడారు. పాతపట్నం నియోజకవర్గంలో 22,411 మంది విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో రూ.33 కోట్ల 63 లక్షలు జమకానున్నాయన్నారు.

అనంతరం విద్యార్థులతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు మద్దు తాతయ్య, మంచు చంద్రయ్య, సవిరిగాన ప్రదీప్, గేదెల సూర్యం, పనుకు మోహన్, సర్పంచ్ జక్కర ఉమా, ఎంపీటీసీ సభ్యుడు మద్దు సుగుణకుమారి పాల్గొన్నారు.



సీఎం జగన్ చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఘనంగా కృష్ణదాస్ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులు

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ జన్మదిన వేడకలు శుక్రవారం నరసన్నపేటలో ఘనంగా నిర్వహించారు. తొలుత మబగాం నుంచి ర్యాలీగా కృష్ణదాస్ నరసన్నపేట వచ్చారు. అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కంబకాయ కూడలి నుంచి పార్టీ కార్యాలయంలోని సభావేదికకు పండితుల వేద మంత్రాల మధ్య చేరుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, అధికారులు కృష్ణదాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు, కళింగవైశ్య, కాళింగ కార్పొరేషన్ల చైర్మన్లు అందవరపు సూరిబాబు, పేడాడ తిలక్, రాజాపు హైమావతి, సుడా చైర్‌పర్సన్ కోరాడ ఆశాలత, నరసన్నపేట, జలుమూరు, పోలాకి ఎంపీపీలు ఆరంగి మురళి, వాన గోపి, ముద్దాడ దమయంతి, పోలాకి, నరసన్నపేట జెడ్పీటీసీ సభ్యులు ధర్మాన కృష్ణచైతన్య, చింతు అన్నపూర్ణ, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, నాయకులు ధర్మాన రామదాస్, చింతాడ మంజు, పొన్నాన దాలినాయుడు, రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, కేసీహెచ్‌బీ గుప్త పాల్గొన్నారు.

సారవకోట: ఎమ్మెల్యే కృష్ణదాస్ పుట్టినరోజు వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలాభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో విశ్వేశ్వరరావు కేక్ కట్ చేశారు.

పోలాకి: మబగాంలోని కృష్ణదాస్ క్యాంపు కార్యాలయం అభిమానులతో నిండిపోయింది. వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, అధికారులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయాన్నే ఆయన మాతృమూర్తి దివంగత సావిత్రమ్మ ఘాట్‌వద్ద కృష్ణదాస్ నివాళులర్పించారు.

సంక్షిప్తంగా...

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

పాతపట్నం: ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పాతపట్నం సీఐ ఎం.వినోద్ బాబు అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైన మోసపోతే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఎస్ఐ మహమ్మద్ అమీన్ ఉన్నారు.

వంశధారలో పెరిగిన నీటి మట్టం

ఎల్.ఎన్.పేట: వంశధార నదిలో వరద నీటి ప్రవాహం పెరిగింది. నదీ పరివాహక ప్రాంతమైన ఒడిశాలో వర్షాలు కురవటంతో పాటు మహేంద్రతనయ నది నుంచి వరద నీరు వచ్చి చేరడంతో వంశధార నదిలో నీటి మట్టం పెరిగిందని వంశధార గొట్టా బ్యారేజ్ నిర్వహణ డీఈ యలమంచిలి అనిల్‌కుమార్ తెలిపారు. బ్యారేజ్ వద్ద నుంచి కుడి, ఎడమ కాలువలకు సాగునీరు అందించేందుకు సరిపడా నీటి నిల్వను ఉంచామని మిగిలిన నీటిని దిగువకు విడిచిపెట్టామన్నారు. డిసెంబర్, జనవరి నెలల తర్వాత నదిలో నీటి ప్రవాహం పెరగటంతో నదీ తీర గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

'స్పందన'కు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

కొత్తూరు: ఓండ్రుజోల గ్రామంలో టెక్కలి డివిజన్ సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ ఇటీవల స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గందవరపు ఈశ్వరి గ్రామంలో 16 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని వినతి అందజేశారు. దీనికి స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు శుక్రవారం ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్ గందవరపు ఈశ్వరి, ఉపసర్పంచ్ చింతాడ వెంకట సత్యం పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ ప్రయోగశాల ప్రారంభం

నరసన్నపేట: రైతుల అవసరాలకు వీలుగా స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద నిర్మించిన సమీకృత వ్యవసాయ ప్రయోగశాలను ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ శనివారం ప్రారంభించనున్నారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వీటిని ప్రారంభించనుండగా.. నరసన్నపేటలో సాయంత్రం నిర్వహించే కార్యక్రమంలో కృష్ణదాస్ ప్రారంభిస్తారని ఏడీ రవీంద్రభారతి శుక్రవారం తెలిపారు. రూ. 50 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు.

రక్తదాతలకు కలెక్టర్ అభినందన

సారవకోట: అద్దపనస గ్రామంలో జూన్ 17వ తేదీన ధర్మాన తేజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 231 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఇందుకుగాను నిర్వాహకులను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ శుక్రవారం అభినందించారు. శ్రీకాకుళంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తేజకుమార్‌కు పతకం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ప్రతినిధులు సారవకోట రామారావు, పిళ్లా నందకిశోర్ ఉన్నారు.



తేజ్‌కుమార్‌ను అభినందిస్తున్న కలెక్టర్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు